# బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం

చిల్పూరు, అక్టోబర్ 27: మండలంలోని చిన్నపెండ్యాల, పల్లగుట్ట, కృష్ణాజిగూడెం, ఫతేపూర్, చిల్పూరు, గార్లగడ్డ తండా, నష్కల్, వంగాలపల్లి, మల్కాపూర్ గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. గడప గడపకు తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోపాటు పార్టీ మ్యానిఫెస్టోలోని కేసీఆర్ బీమా, తెల్లరేషన్‌కార్డు కుటుంబానికి రూ.5లక్షల బీమా, కేసీఆర్ ఆరోగ్య రక్ష రూ.15లక్షలు, అన్నపూర్ణ పథకం, తెల్ల రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం, సౌభాగ్యలక్ష్మి రూ.3వేలు, ఆసరా పెన్షన్ రూ.5,016 పెంపు, రూ.400కే వంట గ్యాస్ సిలిండర్, రైతుబంధు రూ.16వేల గురించి ప్రజలకు వివరించారు. స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధి బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరికే సాధ్యమవుతుందని, కారు గుర్తుకే ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ప్రచారంలో జిల్లా పరిషత్ చైర్మన్, పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, చిల్పూరు ఆలయ చైర్మన్ పోట్లపల్లి శ్రీధర్‌రావు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ఇల్లందుల హరాబాబు, ఎనగందుల రత్నకర్‌రెడ్డి, జక్కుల రాజయ్య, ఎండీ యాకుబ్, సర్పంచ్‌లు ఉద్దెమారి రాజ్‌కుమార్, రూప్లానాయక్, ఎంపీటీసీ తాళ్లపల్లి ఉమా సమ్మయ్య, రైతు బంధు మండల కోఆర్డినేటర్ జనగామ యాదగిరి, జాతీయ చేనేత నియోజకవర్గ ఇన్‌చార్జి గజ్జెల దామోదర్, నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకుడు ఇల్లందుల సుదర్శన్, దేవస్థానం డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సమ్మయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్లపెల్లి రాజ్‌కుమార్, జగన్నాథం, రాజు, రాములు, గంగారాజు, శివకుమార్, విజయ్, శ్రీనివాస్, కృష్ణాజిగూడెం ఎంపీటీసీ సాదం నర్సింహులు, మాజీ సర్పంచ్‌లు సాదం వెంకటయ్య, పేరాల సుధాకర్, చేరాలు, బీఆర్ఎస్ నాయకులు వేముల వెంకటేశ్వర్లు, బత్తిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

**పాల్గొన్న పార్టీ జిల్లా అధ్యక్షుడు పాగాల, నాయకులు**



రాజవరంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, పార్టీ నాయకులు



మాట్లాడుతున్న రైతుబంధు జిల్లా అధ్యక్షుడు రమణరెడ్డి

## నేడు బచ్చన్నపేటలో 'పల్లా' ప్రచారయాత్ర

బచ్చన్నపేట, అక్టోబర్ 27: మండలంలోని తమ్మడపల్లి, చిన్నరామన్‌చర్ల, పోచన్నపేటలో జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రచార యాత్ర శనివారం కొనసాగుతుందని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు చెంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ కొడవటూరు సిద్ధేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేసి ప్రచారం ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. మూడు గ్రామాల్లో నిర్వహించే ప్రచారంలో పార్టీ జెండాలు, బతుకమ్మ, బోనాలతో, ఆటాపాటలతో ఘన స్వాగతం పలకాలని కోరారు. 29న ఇటికాలపల్లి, రామచంద్రాపూర్, కొన్నె, దబ్బగుంటపల్లి, లింగంపల్లి, మన్‌సాన్‌పల్లి, సాల్వాపూర్‌లో పల్లా ప్రచారం ఉంటుందని వివరించారు. మండల నాయకుడు బావండ్ల కృష్ణంరాజు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గందమల్ల నరేందర్, మండల కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్, యూత్ మండల అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, ఎంపీటీసీ వేణుగోపాల్, గుర్రాల నర్సిరెడ్డి, ఆజాం, కమలాకర్‌రెడ్డి, ఆనందం, వినయ్, బొమ్మెన సందీప్‌గౌడ్ పాల్గొన్నారు.

## దయన్నకే మా మద్దతు

**మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో బోడోనికుంట తండావాసుల చేరిక**

కొడకండ్ల, అక్టోబర్ 27: మండలంలోని బోడోనికుంట తండాకు చెందిన 70 మంది యువకులు శుక్రవారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో దరావత్ నరేశ్, దరావత్ అశోక్, దరావత్ దేవేందర్, భూక్య సుధాకర్, దరావత్ ప్రవీణ్, గణేశ్, రాంధన్, సుదర్శన్, రవి, యాకుబ్, రాజేందర్, రమేశ్ తదితరులు ఉన్నారు. వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. ఎంపీపీ దరావత్ జ్యోతి, తండ రమేశ్, దరావత్ అశోక్ పాల్గొన్నారు.



మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో యూత్ నాయకులు

## మంత్రిని నిందించడం సరికాదు

**భారత పౌరసత్వంపై అవగాహన లేని ఝాన్సీరెడ్డి : జడ్పీటీసీ భార్గవీరెడ్డి**



పల్లా భార్గవీరెడ్డి, దేవరుప్పుల జడ్పీటీసీ

దేవరుప్పుల, అక్టోబర్ 27: విదేశాల్లో ఉంటూ భారత పౌరసత్వం ఎలా పొందాలో తెలియకుండా, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తనకు పౌరసత్వం రాకుండా చేశారని ఎన్ఆర్ఐ ఝాన్సీరెడ్డి నిందించడం సరికాదని జడ్పీటీసీ పల్లా భార్గవీరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆమె మాట్లాడారు. మంత్రి ఎర్రబెల్లి తనకు దేశ పౌరసత్వం రాకుండా చేశారని, తాను పాలకుర్తిలో గెలుస్తాననే భయంతో పౌరసత్వం రాకుండా చేశారని గురువారం రాత్రి పెదమడూరులో ఝాన్సీరెడ్డి తప్పుడు ఆరోపణ చేశారని తెలిపారు. దేశ పౌరసత్వ వ్యవహారం రాష్ట్రానికి సంబంధం లేదని, కేంద్రంలోని విదేశీ వ్యవహారాల శాఖ, కేంద్రంలోని హోంశాఖ చూసుకుంటాయనేది తెలియకుండా మంత్రిపై ఆరోపణలు చేయడం ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కనీస రాజకీయ అవగాహన లేని ఆమె పాలకుర్తిలో గెలుస్తాననుకోవడని తెలివి తక్కువ తనమన్నారు. రాజకీయాల్లో ఓటమి ఎరుగని నాయకుడు దయన్నపై అడ్రస్‌లేని వ్యక్తి గెలుస్తానని చెప్పుకోవడం విడ్డూరమన్నారు. దేశ పౌరసత్వం లేకుండా తనకే కాంగ్రెస్ టికెట్ వస్తుందని మూడు నెలలుగా నియోజకవర్గంలో తిరుగుతున్న ఆమె ఆ పార్టీ శ్రేణులను చీటింగ్ చేస్తున్నారని, పౌరసత్వం రాదని తెలిసి కోడలు పేరును తెరపైకి తెచ్చి మరో డ్రామా ఆడుతున్నారని అన్నారు. కానీ ఇప్పటికే పాలకుర్తిలో దయన్న గెలుపు ఖాయమైపోయిందన్నారు. పాలకుర్తిని అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చేసి, అనుక్షణం ప్రజల మధ్య ఉంటూ బాగోగులు చూస్తున్న దయన్నపై గెలవాలంటే ఎన్ని జన్మలు ఎత్తినా సాధ్యం కాదన్నారు. విదేశాల్లో బాగా డబ్బు సంపాదించి, ఆ డబ్బు ఇక్కడ కుమ్మరించి గెలవాన్న ఆమె ఆశకు తెరదించుతామన్నారు. ఓడితే అమెరికాకు పోయే ఝాన్సీరెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈనెల మొదటి వారంలోనే పౌరసత్వ దరఖాస్తును రిజెక్ట్ అయినా, తానే అభ్యర్థినంటూ తిరుగుతున్న ఆమెపై కాంగ్రెస్ క్యాడర్ నిప్పులు చెరుగుతున్నారన్నారు. దయన్నపై అనవసర ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## సోమేశ్వర ఆలయానికి వేలం ద్వారా
# రూ.35.05లక్షల ఆదాయం

**కొబ్బరికాయలు, పూజా సామగ్రి, తలనీలాల వేలం**

పాలకుర్తి, అక్టోబర్ 27: స్వయంభూ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ వేలం పాటలు శుక్రవారం హైదరాబాద్‌లోని దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ కార్యాలయంలో జరిగాయి. 2023-2024 సంవత్సరంలో తలనీలాలు పోగు చేసుకోవడం, కొబ్బరికాయలు, పూజా సామగ్రి అమ్ముకునేందుకు నిర్వహించిన బహిరంగ వేలంలో రూ.35లక్షల 5వేలు ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న తెలిపారు. మండల కేంద్రానికి చెందిన సింగ మహేందర్‌రాజు రూ.25లక్షల 5వేలు కొబ్బరికాయలు, పూజా సామగ్రి విక్రయ టెండర్ దక్కించుకున్నట్లు పేర్కొన్నారు. గత ఏడాది రూ.21లక్షల 58వేలు ఆదాయం రాగా, ఈసారి అదనంగా రూ.3లక్షల 47వేలు వచ్చినట్లు ఈవో తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌కు చెందిన బొజ్జ ఏడుకొండలు రూ.10లక్షలు ఎక్కువగా పాడి తలనీలాలు పోగు చేసుకొనే టెండర్ దక్కించుకున్నట్లు తెలిపారు.



సోమేశ్వర ఆలయ వేలం పాటలు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న అధికారులు

## జాతీయ ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 27: డివిజన్ కేంద్రానికి చెందిన సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థి ఎస్‌జీఎఫ్ఐ జాతీయ స్థాయి ఫుట్‌బాల్ క్రీడలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జీ కాళహస్తి శుక్రవారం తెలిపారు. ఈనెల 3 నుంచి 5 వరకు సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేటలో జరిగిన రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ఐ అండర్-19 విభాగంలో జరిగిన ఫుట్‌బాల్ పోటీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి పోటీల్లో పాల్గొన్న సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో బైపీసీ ఫస్టియర్ చదువుచున్న జీ.చరణ్ క్రీడా నైపుణ్యం ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ నెల 31 నుంచి వచ్చే నెల 3 వరకు జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలోని శ్రీనగర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన చరణ్‌ను ఫిజికల్ డైరెక్టర్ జీ.శ్రీనివాస్, పీఈటీ రాణాప్రతాప్, వైస్ ప్రిన్సిపాల్ ఏ.సమ్మయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ జయచందర్, ఉపాధ్యాయులు అభినందించారు.



ఎంపికైన విద్యార్థి చరణ్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★Urgent Requirement Female Tele-callers in Corporate Banking, Finance Sector, Salary+Incentives. Job Location Hanamkonda. Cell: 8886188690
NTW-5680

★ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.
NT-320424

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**CHANGE OF NAME**

I, **MOHAMMAD HABEEB** (New Name), previously called **HABBEB** (Old Name), and residing at H.No. 24-2-119, Ambedkar Nagar, Darga, Kazipet Mandal, Hanumakonda Dist.-506004, Telangana State, India and solemnly declare.

**CHANGE OF NAME**

★I, the undersigned **NIKHAT,** W/o **MOHAMMED AZEEMUDDIN KHAN** R/o. H.No. 7-7-177, Ujili Base, Hanamkonda, Hanumakonda District - 506001, Telangana State, India, I have change my Name to **SAFIYASULTANA** to **NIKHAT,** W/o **MOHAMMED AZEEMUDDIN KHAN** and solemnly declare.
NTW-000

**PLOT FOR SALE**



★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం: 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565